## సీతానగరం క్లస్టర్ పరిధిలో శతశాతం సుపరిపాలన పూర్తి

**విశాలాంధ్ర-సీతానగరం :** మండలంలో సుపరిపాలన కార్యక్రమం సీతానగరం(7వ) క్లస్టర్ పరిధిలో 11 గ్రామ పంచాయతీలలో శతశాతం పూర్తయినట్లు క్లస్టర్ ఇంచార్జి బుడితి శ్రీనివాసరావు తెలిపారు.ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆదేశాలు, సూచనలతో క్లస్టర్ పరిధిలోని పెదభోగిల, లక్ష్మీపురం, చెల్లమునాయుడువలస, బుర్జ, కృష్ణరాయపురం, పెదంకలాం, సుమిత్రాపురం, వెంకటాపురం, నీలకంఠాపురం, నిడగల్లు, పాపమ్మవలస, ఇప్పలవలస గ్రామాల్లోపూర్తిజరిగినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఎప్పటికప్పుడు పార్టీఆదేశాలు, ఎమ్మెల్యే ఆదేశాలను ఆయా గ్రామాల పరిధిలో ఉన్న నాయకులకు తెలియజేసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించామని తెలిపారు. గ్రామాల్లో సుపరిపాలన కార్యక్రమానికి మంచి స్పందన వచ్చినట్లు తెలిపారు.టిడిపి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత 15నెలలకాలంలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేరడంతో అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారని తెలిపారు. శతశాతం కార్యక్రమం పూర్తికావడంలో సహకరించిన మండల టిడిపి నాయకులకు, క్లస్టర్ పరిధిలో గల యూనిట్ ఇంచార్జిలకు, బూత్ కన్వీనర్లుకు, ఆయా గ్రామాల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 7వ క్లస్టర్ పరిధిలో కూడా చెత్త శాతం పూర్తి జరిగినట్లు క్లస్టర్ ఇంచార్జ్, దయానిధిపురం సర్పంచ్ తెంటు రామారావు తెలిపారు.

## పిఓ ఆధ్వర్యంలో నియామకాలు జరగాలి

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం, సీతంపేట, పాడేరు ఐటిడిఏ పరిధిలోని 'ఏకలవ్య' పాఠశాలల్లో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు ఆయా ఐటిడిఎ, పిఓల ఆధ్వర్యంలో నియామకాలు చేపట్టాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. నియామకపు అధికారం ప్రిన్సిపాల్‌కు ఇవ్వడం సరైంది కాదని రంజిత్ కుమార్ అన్నారు. ఈ పోస్టులు ఆయా జిల్లాలోని అర్హులైన గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయాలని రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏడాదిగా పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎలకు రెగ్యులర్ పిఓలను నియమించలేదని ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఎఫ్ఎసి పిఓలుగా విధులు నిర్వహిస్తున్న అశుతోష్ శ్రీ వాస్తవ్, యశ్వంత్ కుమార్ రెడ్డి లను రెగ్యులర్ ఐటిడిఎ పిఓ లుగా నియమించి ఇక్కడే కొనసాగించాలని రంజిత్ కుమార్ కోరారు.

## తల్లిపాలలో పోషకాలు భేష్

**- అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

**- విశాలాంధ్ర కథనానికి స్పందన**

**విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్ :** జన్మించిన శిశువుకు కావలసిన అన్ని రకాల పోషక విలువలని తల్లిపాలలో పుష్కలంగా లభిస్తాయని, అప్పుడే ఆ చిన్నారికి ఎదుగుదలతో పాటు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుందని పెద బొండపల్లి సెక్టర్ సూపర్వైజర్ భవాని అన్నారు. శిశువుల జన్మించిన తర్వాత ప్రతి తల్లి క్రమం తప్పకుండా తల్లిపాలను ఇవ్వాలని, దాని యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తుందని గుర్తు చేశారు. అయితే పార్వతీపురం ""ప్రాజెక్ట్ పరిధిలో తల్లిపాల వారోత్సవాల జాడేది"" అనే కథనం ఇటీవల విశాలాంధ్ర ప్రచురించిన సంగతి తెలిసిందే. దీంతో స్పందించిన సిడిపిఓ ఆదేశాల మేరకు బందలిప్పి, డోకి సేలా, పెద్ద బండపల్లి సూపర్వైజర్లు వారి వారి సెక్టార్ పరిధిలో అవగాహన సదస్సులు, ర్యాలీలు, గర్భిణీలు బాలింతలకు సామూహిక శ్రీమంతాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు శరీరంలో రక్త శాతం పెంపొందించేందుకు ఇటువంటి ఆహారం తీసుకోవాలి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న హెూమ్ రేషన్ను ఏ విధంగా ఉపయోగించాలి అన్నదానిపై అవగాహన కల్పించారు. తల్లి సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే శిశువు కూడా ఆరోగ్యంగా జన్మిస్తాడని, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని అన్నారు. పెదగొండపల్లి అంగన్వాడీ కార్యకర్తలంతా కలిసి గ్రామంలో తల్లిపాల గొప్పతనాన్ని వివరిస్తూ ర్యాలీ నిర్వహించగా ఎమ్మార్ నగరం అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలు బాలింతలకు పోషకాహార కిట్లను గ్రామ సర్పంచ్ వంగపండు లక్ష్మీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుని ఆహారాన్ని సక్రమంగా తీసుకోవాలని శిశువు జన్మించిన తర్వాత తల్లి శరీరంలో అనేక మార్పులు వస్తాయని అవగాహన కల్పించారు. తల్లిపాలలో అనేక పోషకాలు ఉంటాయని అవన్నీ కూడా శిశువుకు అందాలంటే తల్లిపాలు సంజీవినిగా దోహద పడుతుందన్నారు. ఈ వారోత్సవాల్లో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇలాగేనా... విద్యను బోధించేది..!

**- ఆఫీస్ సబార్డినేట్ రాజేష్, సవర భాస వాలంటీర్లపై మండిపాటు**

**- అవసరమైన టీచర్లను నియమించని గిరిజన విద్యాశాఖ**

**- గిరిజన విద్యార్థి సంఘాలు తల్లిదండ్రులు ఆగ్రహం**

**విశాలాంధ్ర-జియ్యమ్మవలస :** ప్రభుత్వ నిబంధనలు పాటించని గిరిజన విద్యాశాఖ తీరు పలు గిరిజన సంఘాలు ఆక్షేపిస్తున్నాయి మా విద్యార్థులకు ఉత్తమ విద్య బోధన చేయడం ఇలాగేనా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మండలంలో గల పిటిమండ గ్రామపంచాయతీ కేంద్రంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమం ఉన్నత పాఠశాలలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది ఇక్కడ మొత్తం 92 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కానీ వీరికి విద్యా బోధన చేసేందుకు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సుగ్రీవులు ఎస్జీటీ వై అప్పల నరసమ్మ మాత్రమే ఉన్నారు. వీరితోపాటు ఆఫీస్ సబార్డినేట్ కే రాజేష్ సవర భాష వాలంటీర్ కొండ గౌరై జ్యోతి ఉన్నారు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక టీచర్ ఉండాలి ఈ ప్రకారం అయితే ఇక్కడ నలుగురు ఎస్జీటీలు ఒక ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఉండాలి కానీ ఇ క్కడ ఆ పరిస్థితి లేదు బుధవారం రోజున ప్రధానోపాధ్యాయులు సుగ్రీవులు ఒక విద్యార్థికి ఆరోగ్యం బాగా లేకపోతే అతని పార్వతిపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తీసుకువెళ్లగా ఉన్న ఒక్కగా నొక్క ఎస్జిటి అప్పల నరసమ్మ జిల్లా కేంద్రంలో జరుగుతున్న కౌన్సిలింగ్ కు వెళ్లిపోయారు. దీనితో పాఠశాలలో బోధన చేసే నాధుడే లేకుండా పోయింది పిల్లలకు ఆఫీస్ సబార్డినేట్ కే రాజేష్ 3 4 తరగతుల విద్యార్థులకు లెక్కలు బోధించడంతోపాటు సవర భాష వాలంటీర్ కొండ గౌరై జ్యోతి 45 మంది విద్యార్థులకు విద్యాబోధన చేయడం చూపరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి మరి ఎక్కడా లేదని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అలాగే పాఠశాలలో ముని పెన్నడూ లేని విధంగా బదిలీల ప్రక్రియ సమయంలో ఇక్కడ ఉన్న వారికి వేరే చోటికి బదిలీలు చేశారే తప్ప ఇక్కడికి ఇంకొకరికి వేసే దాఖలాలు లేవు దీనిపై ప్రభుత్వం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కలుగజేసుకొని అవసరమైన టీచర్లను నియమించి విద్యా బోధన సజావుగా జరిగేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు గిరిజన విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## గోకులం షెడ్డు ద్వారా పాడి రైతులకు అధిక మేలు

**ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి**

**విశాలాంధ్ర-సీతంపేట :** గోకులం పథకం ద్వారా నిర్మించిన షెడ్లులు పాడి రైతులకు అధిక లాభదాయకమని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సీతంపేట మండలంలోని పిపి ఈతమానుగూడ, ఆనపకాయలగూడ గ్రామాల్లో నిర్మించిన గోకులం షెడ్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా షెడ్డు భవన నిర్మాణం యొక్క నాణ్యతను పరిశీలించారు. ఒక్కో గోకులం షెడ్డును రూ.22 లక్షలతో నిర్మించినట్లు పీవో తెలిపారు. ఈ గోకులం షెడ్డులను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ కుమార్, డిఈ నాగభూషణరావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రరావు మృతి కార్మిక లోకానికి తీరనిలోటు

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు**

**విశాలాంధ్ర-సాలూరు :** కార్మిక నాయకుడు,మాజీ కౌన్సిలర్ అయిన సిద్ధాబత్తుల రామచంద్రరావు(79) మంగళవారం రాత్రి మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంట్రోల్ కమీషన్ చైర్మన్ పి.కామేశ్వరరావు పార్టీ నాయకులతో కలిసి వచ్చి కమ్యూనిస్టు పార్టీ జెండాను పార్థీవదేహం పై కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకోసం, తాను నమ్మిన కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం అహర్నిశలు కష్టపడుతూ తుదిశ్వాస విడిచే వరకు పార్టీలో రామచంద్రరావు కొనసాగారన్నారు. సిద్ధాబత్తుల మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, కార్మికలోకానికి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. కార్మిక హక్కులను కాపాడేందుకు అనునిత్యం అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు రామచంద్రరావు అని కొనియాడారు. ముఖ్యంగా సాలూరు మోటారు వర్కర్స్ యూనియన్‌కి కార్మిక నాయకుడుగా, జీగిరాం జూట్ మిల్ సమస్యలపై పోరాటంలోనూ రామచంద్రరావు చురుకైన పాత్ర పోషించారన్నారు.గిరిజన నియోజకవర్గం అయిన సాలూరులో గిరిజనులు మోసాల బారిన పడకుండా వారిని చైతన్యం పరుస్తూ వారి తరుపున పోరాటాలు చేశారన్నారు. రామచంద్రరావు కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు విజయనగరం జిల్లా సిపిఐ సెక్రటరీ ఒమ్మి.రమణ, మన్యం జిల్లా సహాయ కార్యదర్శి టి.జీవ, మన్యం జిల్లా కార్యవర్గ సభ్యుడు బుడితి అప్పలనాయుడు, సూరయ్య, బలగరాధ తదితరులు నివాళులు అర్పించారు.

## ఎస్టీ బాలుర వసతి గృహంలో సమస్యలను పరిష్కరించాలి

**పిడిఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన**

**విశాలాంధ్ర-బెలగాం :** పోస్ట్ మెట్రిక్ ఎస్టీ బాలుర వసతి గృహంలో ఎంతో కాలంగా పరిష్కరించబడకుండా ఉన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ఓ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పిడిఎస్ఓ జిల్లా అధ్యక్షులు కె. సోమేష్ మాట్లాడుతూ హాస్టల్లో ఇప్పటికే 300మంది పైనే విద్యార్థులు ఉన్నారని, డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు కూడా జాయిన్ అయితే ఆ సంఖ్య ఇంకా పెరిగి విద్యార్థులకు మరింత ఇబ్బంది కలుగుతుందన్నారు. విద్యార్థులకు సరిపడినన్ని గదులు లేక ఒకే రూంలో 30 మంది విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఉందని, చాలీచాలని ఆ గదుల్లో సరైన ఫ్యాన్లు లేక ఇబ్బంది పడుతున్నారన్నారు. అలాగే బాత్రూమ్లు ఉన్నా అవి పేరుకే ఉన్నాయని సరిగ్గా తలుపులు లేక రన్నింగ్ వాటర్ లేక మురుగు నీరు ప్రవహించడానికి సరిగ్గా కాలువలు కూడా లేవని అన్నారు. హాస్టల్ కు ప్రహరీ లేక బయట నుంచి పశువులు, పందులు హాస్టల్ లోకి వస్తున్నాయన్నారు. అలాగే రెండు నెలల క్రితం ఆర్వో వాటర్ ప్లాంట్ పాడైపోతే ఇప్పటివరకు దాన్ని బాగు చేయించలేదని దీని వలన విద్యార్థులు బయట నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నారన్నారు. హాస్టల్లో ఎంతోకాలంగా తిష్ట వేసుకుని ఉన్న ఈక్రింది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా కొత్త బిల్డింగ్ లను నిర్మించాలని, ఫ్యాన్లు లేని రూం లకు ఫాన్లు ఏర్పాటు చేయాలని, హాస్టల్ చుట్టూ ప్రహరీని నిర్మించాలని, పాడైపోయిన బాత్రూమ్లకు తలుపులు కుళాయిలు బిగించాలని, మురుగునీరు పోవడానికి సరైన కాలువలను నిర్మించాలని, పాడైపోయిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను వెంటనే బాగుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ సభ్యులు స్వామి, సంజీవ్, సుధీర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

**విశాలాంధ్ర-బెలగాం :** పార్వతీపురం జిల్లా కేంద్రం ఆసుపత్రిలో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ & రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సహకారంతో గురువారం ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడునని డిసిహెచ్ఎస్ డా. జి. నాగభూషణరావు తెలిపారు. స్త్రీ పురుషులు అందరికీ ఉచిత పరీక్షలు చేయబడునని, స్త్రీలకు ప్రత్యేకంగా గైనిక్ స్క్రీనింగ్ పరీక్షలు, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయబడునని ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకోవాలని కోరారు.

## కరాటేలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన గిరిజన విద్యార్థి

**అభినందించిన హెచ్ఎం, తోటి ఉపాధ్యాయులు**

**విశాలాంధ్ర-కొయ్యూరు:**మండలంలో పి.మాకవరం గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలకు చెందిన కొర్ర గాయత్రి కరాటే పోటీల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం ఎస్ సంధ్య, పేర్కొన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే పోటీల్లో గెలుపొందిన 5వ తరగతి విద్యార్థి కొర్ర గాయత్రి కి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సంధ్య మాట్లాడుతూ కొయ్యూరు మండలం గరిమండ గ్రామానికి చెందిన కొర్ర గాయత్రి ఇటీవల విశాఖపట్నం యారాడ బీచ్ లో జరిగిన కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కాటా ఈవెంట్ (ఏ )లో గోల్డ్ మెడల్, కాటఈవెంట్ కమిటీ( బీ)లో సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అతి చిన్న వయసులోనే కరాటే పోటీల్లో గోల్డ్ మేడల్ సిల్వర్ మెడల్ సాధించి. గిరిజన ప్రాంతానికి కొయ్యూరు మండలానికి ముఖ్యంగా మా పెద్ద మాకవరం బాలికల ఆశ్రమ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల పిఈటి పద్మ, హిందీ ఉపాధ్యాయురాలు పి శ్రీదేవి, లక్ష్మీదేవి, సుజాత, శ్యామల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది గాయత్రిని అభినందనలతో ముంచెత్తారు.

## వితంతు పింఛన్ పంపిణీ

**విశాలాంధ్ర-జికే వీధి :** వంచుల గ్రామ పంచాయతీ లో విడో పింఛను కార్యక్రమంలో సర్పంచ్ కాసులమ్మ, టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు ఆధ్వర్యంలో వితంతువులకు 4000 చొప్పున పింఛను అందజేశారు. కొండలరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఎవర్పడిన వెంటనే ఇలా భర్త చనిపోగా భార్యకు ఇవ్వడం శుభపరినామంగా భావించాలన్నారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం పట్ల చాలా మంది ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కూడ మధు కుమార్ మాట్లాడుతూ ఇటువంటి మంచి నిర్ణయం కూటమి ప్రభుత్వం తీసుకోవడం అలాగే భర్త చనిపోగానే భార్యకు ఇవ్వడం ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు తొలగిపోవడానికి ఇదొక మంచి సుభాసూచికంని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నాయకులు గుండ్ల రఘువంశి, అరడ కోటేశ్వరరావు, జనసేన యూత్ అధ్యక్షులు వనపల ఈశ్వరరావు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు,ముర్ల కోటేశ్వరరావు,ముర్ల భూపతి, సెక్రటరీ శివ , పిసా కార్యదర్శులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి ప్రక్కన గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు

**పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**విశాలాంధ్ర-దుంబ్రిగుడ :** మండలంలోని అరకు సంత బయలులో అరకు పాడేరు ప్రధాన రహదారి పక్కన ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలు గుట్టలుగా నిల్వ ఉన్నప్పటికీ పంచాయితీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విశేషమని పలువురు అంటున్నారు. ఒకపక్క కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ వ్యర్థాలపై కలిగే నష్టాలు వల్ల అవగాహన పరుస్తుంటే మరోపక్క ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రధాన రహదారి పక్కనే గుట్టలు గుట్టలుగా ఉన్న ఏ ఒక్క అధికారి కూడా ప్రశ్నించటం లేదని పలువురు వాపోతున్నారు. జిల్లా అధికారులు రాకపోకలు సాగించే ప్రధాన రహదారి ప్రక్కనే గుట్టలు గుట్టలుగా నిల్వ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలపై అధికారులు దృష్టి పెట్టడం లేదని పలువురు అంటున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు నిల్వ ఉంచడం వల్ల అనేక రకాల జబ్బులు సోకే ప్రమాదం ఉందని అరకు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తులకు ఎటువంటి జబ్బులు సోకకుండా ఉండేందుకు ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామానికి దూరంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.

## కృష్ణదేవిపేట, మనసల రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

**సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** మండలంలో అంతాడపంచాయతీ పరిధిలో గల మారుమూల గిరిజన గ్రామాలకు ప్రధాన రహదారి అయిన పాత కృష్ణ దేవి పేట , మునసల రోడ్డు అధ్వాన స్థితికి చేరడంతో ప్రయాణికులు గిరిజనులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. అంతాడ పంచాయతీ పరిధిలో పరదేశీపాకల ,కొత్త వీధి ,బంగారంపేట, రాజుపేట, బలుసు కూరపాకల, అంతా డ ,ఎద్దు మామిడి, రాతిమామిడి, సింగధార ,గంపరాయి, దేకు రాయి, గరడ ,దోమల గొంది, టెంకల పనుకు, పారికేల, పిట్టగరడా మునసల, తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ రహదారిపై ప్రయాణాలు కొనసాగిస్తుంటారు అయితే గర్భిణీలు, అనారోగ్యం బారిన పడిన రోగులు గొలుగొండ మండలం ఏఎల్ పురంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు నరకం చూస్తున్నారన్నారు. గోతులు మయం కావడంతో వాహనాలు వెళ్లేందుకు కూడా అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం గుంతలు అయినా పూడ్చడం లేదని విమర్శించారు. గత సంక్రాంతికి గుంతలు లేని రహదారులుగా రాష్ట్రమంతా అభివృద్ధి చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట ఎక్కడ నిలబెట్టుకున్నారని ప్రశ్నించారు. ఈ గోతులు రహదారిలో వెళ్లేటప్పుడు అనేక ప్రమాదాలు సంభవిస్తూ కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్న సంఘటనలు కోకొల్లలుగా జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి గిరిజన ప్రాంతానికి ప్రధాన రహదారి అయిన పాత కృష్ణ దేవి పేట మునసల రహదారిని మరమతులైన చేపట్టి గిరిజన ప్రజల ఇబ్బందులను తొలగించాలని లేకుంటే గిరిజన ప్రాంత ప్రజలతో భారీ ఎత్తున ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతామని ఈ సందర్భంగా పొట్టిక సత్యనారాయణ తెలిపారు.

## ఎన్‌హెచ్ 516ఈ ఆర్వోఎఫ్ఆర్ భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

**మండల తహసిల్దార్ అన్నాజీరావు**

**విశాలాంధ్ర-జికే వీధి :** జాతీయ రహదారి 516ఈ రోడ్డు పెదవలస నుండి చాపరాతిపాలెం వరకు రహదారి భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మండల తహశీల్దార్ హెచ్.అన్నాజీ రావు తెలియజేశారు.పాడేరు సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పెదవలసలో భూములు కోల్పోయే రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణంలో భూ సేకరణలో ఆర్వోఎఫ్ఆర్ భూములు కోల్పోయే రైతులు ఆందోళన చెందే అవసరం లేదని చెప్పారు. బాధితుల అభిప్రాయాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులు కోరే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్ఓ సత్యమణి పాల్గొన్నారు.

## లంబసింగి లోయలో పడిన బొలెరో వాహనం

**- వ్యాన్‌లో డ్రైవర్ సహా మరో ఇద్దరు యువకులు**

**- సురక్షితంగా బయటపడ్డ ముగ్గురు యువకులు.**

**విశాలాంధ్ర-చింతపల్లి :** మల్కనగిరి జిల్లా చిత్రకొండ నుంచి చింతపల్లి, లంబసింగి మీదుగా నర్సీపట్నం వెళుతున్న OD 30జి 3024 నెంబర్ గల బొలెరో వాహనం లంబసింగి కొండ రహదారిలో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో అదుపుతప్పి లోయలో పల్టీ కొట్టింది. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ నుంచి తౌడు బస్తాలతో (OD 30G 3024 నెంబర్) బొలెరో వాహనం నర్సీపట్నం వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో ఇరుకైన రహదారి కారణంగా లంబసింగి కొండ రహదారిలో (ఘాటీలో) బొలెరో బోల్తా కొట్టింది. వ్యానులో ప్రయాణిస్తున్న డ్రైవర్ దూరి గౌరీ శంకర్( 23), దూరి చంద్ర కిరణ్ (18), పనసల ధర్మ (20)లు ఆ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. వీరు ముగ్గురు మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ దగ్గర బంధ వీధి గ్రామానికి చెందిన వారని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మన్యంలో ముమ్మరంగా వరి నాట్లు

**విశాలాంధ్ర-చింతపల్లి :** ఇటీవలి కాలంలో మన్యంలో కురిసిన వర్షాలతో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఇప్పటికే మన్యం వ్యాప్తంగా వరి నాట్లు పూర్తి కావలసి ఉండగా అడపాదడపా కురిసిన వర్షాలతో అక్కడక్కడ పొలాలలో పూర్తిగా నీరు చేరకపోవడంతో వరి నాట్లు ఆలస్యం అయ్యాయి. ఈ క్రమంలో నీటి సదుపాయం ఉన్న పలు ప్రాంతాలలో వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో చౌడుపల్లి పంచాయతీలో కోరాబు శాంతి ప్రసాద్ ఆధ్వర్యంలో వరి నాట్లు వేగం పుంజుకున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

**- కాంట్రాక్టర్ల నిలువ దోపిడిని నిలుపుదల చేయాలి**

**- కార్మికుల కష్టానికి ఫలితం దక్కాలి : ఏఐటీయుసి డిమాండ్**

**విశాలాంధ్ర-పాడేరు :** ఉమ్మడి విశాఖ జిల్లాలో అల్లూరి, విశాఖ,అనకాపల్లి ప్రభుత్వం సి.హెచ్.సి, జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ గార్డ్, ఫేస్ట్ కంట్రోల్ కార్మికులుకు బకాయి పడ్డ మూడు నెలలు జీతాలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధం అల్లూరి జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ శానిటేషన్ కాంట్రాక్టర్ కార్మికులు పి.ఎఫ్. డబ్బులు కట్టకుండా కార్మికులు శ్రమను దోచుకుంటూ తిన్న గతంలో కానీ నేటి కాంట్రాక్టర్లు కానీ నేటికి న్యాయం చేయకుండా తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మండి పడ్డారు. ఈ విషయము పై ఉమ్మడి జిల్లాల ఉన్నత అధికారులకు వద్ద వెళ్ళి అనేక సార్లు వినతి పత్రాలు అందించనప్పటికీ మరియు ఆందోళనలు చేసినప్పటికీ ఎటువంటి ఫలితం కార్మికులకు అందటం లేదని వాపోయారు. ఇప్పటి కైన అధికారులు సంబందించిన ఆసుపత్రిలో థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లు లిస్ట్‌లను బ్యాక్ లిస్ట్‌లో పెట్టాలని అధికారులను కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందిస్తునప్పటికీ కార్మికుల ఆరోగ్యానికి రక్షణ లేదని మరియు చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తూ దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. నేటికి కాంట్రాక్ట్ కార్మికుల్లో కొంత మందికి కనీసం పి.ఎఫ్ డబ్బులు తమ ఖాతాలలో జమ చేయటం లేదని ఆయన మండిపడ్డారు. బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, కనీస వేతనాన్ని అమలు చేయాలనే అంశాలు తదితర డిమాండ్లను పరిష్కారం చేయకుంటే ఆందోళనలు చేపడతామని అన్నారు.వెంటనే సమస్యల పరిష్కార దిశగా కాంట్రాక్టర్లు ముందుకు రాకుంటే ఛలో విజయవాడ కార్యక్రమం కి కూడా సిద్ధమవుతామని తెలియచేశారు. ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా కో కన్వీనర్ అమర్ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ భూముల సర్వే, నివేదిక సమర్పించండి

**సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవస్తవ**

**విశాలాంధ్ర-కొమరాద :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న అగ్రిగోల్డ్ భూములు సర్వేను చేసి వేగవంతంగా వేగవంతంగా నివేదికలు సిద్ధం చేయాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవస్తవ అన్నారు. బుధవారం చోళ పదం ఉలిపిరి పంచాయతీల పరిధిలో ఉన్న 75 ఎకరాల అగ్రిగోల్డ్ భూములను, టేకు తోటలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా స్థానిక రెవెన్యూ అధికారులు, సిఐడి అధికారులు, అటవి శాఖ అధికారులతో సంయుక్తంగా అగ్రిగోల్డ్ భూములను టేకు తోటలను పరిశీలన చేశారు. అగ్రిగోల్డ్ భూములు ఉన్న 75 ఎకరాల్లో రికార్డుల్లో తప్పిదాలు ఉన్నాయా సక్రమంగా ఉన్నాయా అనే వివరాలు తాసిల్దార్ సిహెచ్ సత్యనారాయణ అడిగి తెలుసుకున్నార స్థానిక రైతుల అగ్రిగోల్డ్ భూములుగా ఆన్లైన్లో నమోదయి ఉన్నాయని తెలిపారు. ఆ రైతులు తమ భూములను తమ పేరు మీదకు మార్చాలని అనేకసార్లు సమస్యలను రెవెన్యూ అధికారులు దృష్టిలో పెట్టినట్లు తాహసిల్దార్ సబ్ కలెక్టర్ దృష్టిలో పెట్టారు. అనంతరం అగ్రిగోల్డ్ సిఐడి అధికారులతో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వేకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయా అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫారెస్ట్ అధికారులు భూముల్లో ఉన్న టేకు చెట్ల సర్వేకు ఖర్చుతో కూడుకున్న విషయం కాబట్టి ఖర్చు అధికంగా అవుతుందని తెలిపారు. సుమారు రోజుకి రూ . 3 వేలు, 5 వేలు వరకు మొక్కలు సర్వే చేసి నెంబర్లు వేయడానికి కూలీలు ఖర్చు అవుతుందని తెలిపారు. ఈ సర్వే మొత్తం పూర్తి చేయాలంటే దాదాపు రూ . 3 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని తెలిపారు. ఈ ఖర్చు ప్రభుత్వం లేదా అగ్రిగోల్డ్ సంస్థ భరించాలని వారు చెప్పడంతో సబ్ కలెక్టర్ సిఐడి అగ్రిగోల్డ్ కు సంబంధించిన ప్రతినిధులతో మాట్లాడి నిధులు సమకూర్చే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఈ నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ పర్యటనలో తాసిల్దార్ సిహెచ్ సత్యనారాయణ, మండల సర్వేయర్ వంశీకృష్ణ, ఫారెస్ట్ సెక్షన్ అధికారి మహేంద్ర, బీట్ అధికారి సత్యనారాయణ సంబంధించి అధికారులు పాల్గొన్నారు.

## సెంటర్ లైటింగ్ మరమ్మతులు

**విశాలాంధ్ర-సీతంపేట:** గ్రామపంచాయతీలో మెయిన్ రోడ్ నందు గల సెంట్రల్ లైటింగ్ రిపేర్ పనులు బుధవారం చేయించడం జరిగింది. గడిచిన కొద్ది కాలంగా సెంట్రల్ లైటింగ్ సెన్సార్ పోవడం మూలంగా బల్బులనేవి కొంత సమయం వెలిగి కొంత సమయం ఆగి డిమ్ లైటింగ్ అనేది రావడం జరిగింది. సదరు సమస్యను ఏ ఈ ఎలక్ట్రికల్ జి. నీలిమ, మరియు వారి సిబ్బంది సహకారంతో ఈరోజు యుద్ధ ప్రాతిపదికన రిపేర్ పనులు చేయడం జరిగింది అని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**రావణాపల్లి ఎంపీటీసీ ఇరవాడ సత్యవేణి**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని ఉపాధ్యాయులను రావణా పల్లి ఎంపిటిసి ఇరవాడ సత్యవేణి కోరారు. గురువారం మండలంలో వై ఎస్ పాకల బాలికల గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలను ఎంపీటీసీ సత్యవేణి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇప్ప టి నుంచి పట్టుదలతో 10వ తరగతి విద్యార్థులు అందరూ బాగా చదివి మండలంలో మంచి ఉత్తీర్ణత సాధించే విధంగా తయారు కావాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు అవకాశం ఏర్పడుతుందని వారికి సూచించారు.

## గంపరాయి హోటల్ భవనంపై సెప్టీ ఎంతవరకు...?

**పంచాయతీ పన్ను చెల్లింపు ప్రక్రియ ఇటు వైపు...?**

**విశాలాంధ్ర-పాడేరు :** పాడేరు జిల్లా కేంద్రం ఏర్పడ్డాక దుకాణ సముదాయాలకు బాగా గిరాకి పెరిగి పోయింది. అలాగే ఇండ్లు కూడా అద్దెకు కూడా దొరకని పరిస్థితుల్లో ఉంది. దానికి తోడు రోడ్కి ఇరువైపుల దుకాణాలు తొలగింపు పక్రియ వేగవంతం చేయడంతో రోడ్కి ఆనుకుని వున్న భవనాలకు గిరాకి పెరిగి ఆకాశానికి రెక్కలు వచ్చినట్లు మార్కెట్లో మంచి గిరాకీ పలుకుతుంది. బండెనుక బండి కట్టి పల్లెకు పోదాం కొడుకా అనట్లు భవనం పై భవన తాత్కాలికంగా షెడ్లు నిర్మించి మరి అద్దెకు ఇచ్చిన పరిస్థితి పాడేరులో నెలకొంది. అదెకోవకు చెందిందే గంప రాయి హెూటల్ భవనం పై వెలసిన తాత్కాలికంగా షెడ్లు అన్నమాట...? ఇదిలా ఉంటే పంచాయతీ అధికార్లు గంప రాయి హెూటల్ కి పన్ను చెల్లింపులు ఏవిధంగా చెల్లిస్తున్నార? అనేది కూడా ముఖ్యమే...? ఎందుకంటే వ్యాపారం మాట పక్కన పెడితే ప్రమాదవశాతు జరగరానిది జరిగితే దానికి బాధ్యులు ఎవరు..? అనేది ప్రశ్న...? అధికార్లు ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అధికార్లు ఎటు వంటి నిర్ణయం తీసుకుంటారో ఉపక్రమిస్తారో వేచి చూడాల్సిన ఉంటుంది.

## జీవో నెం 25 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలి

**మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్**

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:** మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు జీవో నెంబర్ 25 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పార్వతీపురం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గల రెవెన్యూ అధికారి డి.రూబేరుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు గొర్లి వెంకటరమణ, ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.శంకర్రావు, పి.వరదరాజు మాట్లాడుతూ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గత రెండేళ్ల కాలంలో విధులు నిర్వహిస్తూ అనేక కారణాలతో ముగ్గురు పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు మరణించారని, వారికి న్యాయం చేకూరుస్తామని ఆనాటి నుండి అధికారులు, ప్రభుత్వము ఇచ్చిన హామీలు ప్రకటనకే తప్ప ఆచరణలో లేదని పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో గల అన్నీ మున్సిపాలిటీ రంగాలలో మరణించిన కార్మికులకు జీవో నెంబర్ 25 ప్రకారం వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారని, కానీ పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో అమలు చేయకపోవడం అన్యాయమని మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులకు పారిశుద్ధ్యమే ప్రధాన వృత్తి అని, మరి ఏ వృత్తులకు ఆధారం లేదని తెలిపారు. కావున ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో స్పందించి జలగడుగుల వెంకటరమణ భార్య లక్ష్మికి, బంగారి శ్రీను భార్య నాగమణికి, సీల.శంకర్రావు కొడుకు వినయ్ కుమార్ కు జీవో నెంబర్ 25 ప్రకారం మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సింహాచలం, మామిడి శివ, బంగారు రాజేష్, నాగవంశం మల్లేష్, బంగారి బాలు తదితరులు పాల్గొన్నారు.

## కళాజాత ద్వారా పరిశుభ్రతపై అవగాహన

**విశాలాంధ్ర-వి.ఆర్.పురం :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఐటిడిఏ పిఓ చింతూరు వారి ఆదేశాల మేరకు మండల కేంద్రం రేకపల్లి పీహెచ్సీ పరిధిలో వైద్యాధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం వడ్డిగూడెం వీఆర్పురం రేఖపల్లి కేజీబీవీ హాస్టల్ మినీ గురుకులం హాస్టల్ నందు కళాజాత ద్వారా పరిశుభ్రత మనందరి బాధ్యత అని అవగాహన కల్పించారు. ఈ కళాజాత ప్రోగ్రాం లో సికెల్ సెల్ అనిమియా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, ఫ్రైడే డ్రైడే పరిసరాల పరిశుభ్రత దోమతెరలు వాడకం గురించి వారు పాటలు రూపంలో నాటిక రూపాలలో ప్రజలకు విద్యార్థుల కు ఆరోగ్యం గురించి కొన్ని విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాజాత వారు, పి హెచ్ ఎన్. భద్రకాళి, పె.వి సీత, శ్రీనివాస్ హెచ్ ఏ, మంగ ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం పార్వతి ఆశలు మంజు, మౌని, అనిత, జ్యోతి, నూతన, రాధా, మంగ స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ సరెండర్

**విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ :** స్థానిక మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ వెంకటేశ్వర్లను సరెండర్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే కమిషనర్ వ్యవహార శైలిపై మున్సిపల్ ఉద్యోగులు స్థానిక శాసనసభ్యులు బోనెల. విజయచంద్రకు గత వారం రోజులు క్రిందట ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు పై ఎటువంటి చర్యలు తీసుకోని కారణంగా మున్సిపల్ ఉద్యోగులు సోమవారం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు మున్సిపల్ ఉద్యోగులు వారి సమస్యలను ఏకరువు పెడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి రూపంలో కలెక్టర్ కు అందచేసారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ మున్సిపల్ ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేయటంతో ఉన్నతాధికారులు ఈయనను సిడిఎంఏ కార్యాలయానికి సరెండర్ చేస్తూ బుధవారం 785 జీవో విడుదల చేశారు.

## మన్యం జిల్లాను ఆర్జేడి సందర్శన

**విశాలాంధ్ర-బెలగాం :** ఇంటర్మీడియట్ విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (ఆర్జెడి) రాజమహేంద్రవరం, మజ్జి ఆదినారాయణ బుధవారం పార్వతీపురం మన్యం జిల్లాను సందర్శించారు. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డిఐఈఓ వై. నాగేశ్వరరావు అధ్యక్షతన జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు అందరికీ సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 11వ తేదీతో మూడవ విడత అడ్మిషన్ల షెడ్యూల్ ముగియనున్నందున ప్రిన్సిపాల్ లు అందరూ అడ్మిషన్ల పెంపుదల పైన దృష్టి సారించాలని ఆర్జెడి తెలియజేశారు. ప్రతివారం నిర్వహిస్తున్న వారాంతపు పోటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పేపర్లను మూల్యాంకన చేసి మార్కులను ఆన్లైన్ ద్వారా పోస్ట్ చేయాలని ప్రిన్సిపాల్ లకు తెలియజేశారు. ముఖ ఆధారిత అటెండెన్స్ (ఎఫ్ఆర్ఎస్) ను ఉదయం మరియు సాయంత్రం తప్పనిసరిగా సిబ్బంది అందరూ వేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. ఈ విద్యాసంవత్సరం నుండి మొదటి సంవత్సరం విద్యార్థులకు సిలబస్ మరియు ప్రశ్నాపత్రాల కూర్పు మారినందున విద్యార్థులందరికీ తగువిధంగా ఈ మారిన ప్రశ్నాపత్రాల పైన, సిలబస్ పైన తగు పరిజ్ఞానాన్ని కల్పించాలని కోరారు. వార్షిక ప్రణాళిక ప్రకారం ప్రతి కళాశాలలోనూ ప్రతి సబ్జెక్టు సిలబస్ కంప్లీట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై. నాగేశ్వరరావు జిల్లాలోని కళాశాలల ప్రగతిని, అడ్మిషన్ల పెంపుదల కోసం జిల్లాలో చేపడుతున్న చర్యలను తెలియజేస్తూ గత సంవత్సరం ప్రభుత్వ కళాశాలల పబ్లిక్ పరీక్షల ఉత్తీర్ణతలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని పొందిందని తెలియజేశారు. ప్రభుత్వం అందించిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు ఇప్పటికే కళాశాలలన్నింటికీ చేరవేసి అవి విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నట్లు తెలియజేశారు. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నట్లు తెలియజేస్తూ జిల్లా కేంద్రంలోని పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా శక్తి కార్యక్రమం ద్వారా ప్రతీ రోజూ సాయంత్రం 4 నుండి 5 గంటలవరకు మద్రాసు ఐఐటీ ప్రొఫెసర్ల ద్వారా ఆన్లైన్ తరగతులు నిర్విరామంగా నిర్వహించబడు తున్నాయని తెలియజేశారు. తదనంతరం ఆర్జెడి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు. తరగతి గదులు సందర్శించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలకు ఎదగాలని పిలుపునిస్తూ మాదకద్రవ్యాల జోలికి పోవద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆకుల రాజు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది అందరూ పాల్గొని ఆర్జెడిని సన్మానించారు.

## 15 దరఖాస్తులకు గాను మూడింటిని మాత్రమే ఎంపిక చేయడం వెనుక ఆంతర్యం ఏమిటి

**తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్**



**విశాలాంధ్ర-చింతపల్లి :** ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చింతపల్లి పంచాయితి నుండి ఆశ కార్యకర్తల పోస్టుకు నోటిఫికేషన్ ఇచ్చి దరఖాస్తు చేసుకున్న 15 మంది అశ కార్యకర్తల దరఖాస్తులో మూడింటిని మాత్రమే ఎంపిక చేసి పాడేరు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి పంపించి మిగిలిన 12 మంది అభ్యర్థుల దరఖాస్తులను పంపకుండా ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నోడల్ అధికారి తుంగలో తొక్కడం వెనుక ఆంతర్యం ఏమిటని తెదేపా చింతపల్లి గ్రామకమీటి అధ్యక్షుడు రీమల అనంద్ అన్నారు ఆ పార్టీ సీనియర్ నాయకుడు పెదిరెడ్ల

బేతాళుడు, అనిల్ కూమార్, గాంధి పడాల్, మర్రి మంగులు, శేఖర్, చిన్నబాబు, సత్యనారాయణలతో కలిసి ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నోడల్ అధికారి తీరును ఖండిస్తున్నామన్నారు. ఈ విషయమై ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులను వివరణ కోరగా తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఒక్క ఆశా కార్యకర్త ఉద్యోగానికి నోటిఫికేషన్ విడుదల కాగా 15 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆ నోటిఫికేషన్ లో ఇచ్చిన విధి విధానాలను బట్టి ఆ దరఖాస్తులలో అర్హత కలిగిన ముగ్గురిని ఎంపిక చేసి డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయానికి పంపడం జరిగిందన్నారు. వీరిలో ఒక్కరిని మాత్రమే ఫైనల్ గా డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందులో ఎటువంటి అపోహలకు తావు లేదని ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వివరణ ఇచ్చారు.

## రక్తహీనత మూలంగా అధిక రోగాలు

**విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ :** సాధారణ ప్రజల్లో ముఖ్యంగా గర్భిణీల్లో శరీరంలో పూర్తిస్థాయిలో రక్తం లేకపోతే అనేక రోగాలు ప్రభులే అవకాశం ఉందని, అలాగే ప్రసవ సమయంలో ఇబ్బందులు తప్పవని బంధ లుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్రీకాంత్ అన్నారు. మండలంలోని బాలగుడబ గ్రామంలో బుధవారం ఎనీమియా యాక్షన్ కమిటీ సమావేశం డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. రక్తహీనత నిర్మూలన రక్తహీనత సమస్యను పరిష్కరించడానికి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తుందని, రక్తహీనత అనేది శరీరంలో ఎర్ర రక్త కణాలు తగినంతగా లేనప్పుడు, లేదా హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు వచ్చే ఒక వ్యాధని వివరించారు. ఇది అలసట, బలహీనత మరియు శ్వాసతీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలకు దారితీస్తుందని అన్నారు.బాలల మరియు మహిళల రక్తహీనత నిర్మూలన కోసం ప్రభుత్వం రక్తహీనత ముక్త్ భారత్ కార్యక్రమం ద్వారా రక్తహీనతను తగ్గించడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. పోషకాహార లోపాలను ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి12 వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. ఐరన్ సప్లిమెంట్లను తీసుకోవడం మరియు రక్తహీనతకు గల కారణాలను గుర్తించి చికిత్స చేయడం ద్వారా రక్తహీనతను నయం చేయవచ్చని గర్భిణీలలో అవగాహన కల్పించారు.ప్రజలకు, ముఖ్యంగా గర్భిణీల్లో రక్తహీనత పట్ల అవగాహన ఉండాలని, శరీరంలో రక్తం తగ్గితే అనేక రోగాలు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. అవగాహన దాని నివారణ చర్యల గురించి తెలియచేశారు. ఈ చర్యల ద్వారా, రక్తహీనత సమస్యను తగ్గించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో సక్రమంగా మెనూ అమలుచేయాలి

**-డౌనూరు ఆశ్రమ పాఠశాలలో మెనూ అమలు చేయలేదని ఆందోళన**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ శ్రీను కార్యదర్శి జీవన్ కృష్ణ**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో మెనూ బోర్డు ప్రకారం సక్రమంగా మెనూ అమలు చేయలేనటువంటి వారిని తక్షణమే రిమూవ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా అధ్యక్షులు కార్తీక్ శ్రీను కార్యదర్శి జీవన కృష్ణ డిమాండ్ చేశారు. కొయ్యూరు మండలం డౌనురు బాలురు ఆశ్రమ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయలేదని గేటు వద్ద విద్యార్థులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్తీక్ శ్రీను జీవన కృష్ణ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో విద్యార్థిని విద్యార్థులు చనిపోవడానికి ప్రధాన కారణం పౌష్టిక ఆహారం అందక అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నారని వారు అన్నారు. ప్రతి ఆశ్రమం పాఠశాలలో హెల్త్ వర్కర్ ను నియమించి వాచ్మెన్ ను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకపోతే భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు మరణాలు అధికమవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాకాకుంటే భవిష్యత్తులో విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అలాగే రావణ పల్లి గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరో తరగతి చదువుతూ చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రేషియా 30 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు అలాగే గత నెలలో బంధ వీధి గిరిజన ఆశ్రమం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్ష్మీ మరణించడం జరిగిందని ఆ కుటుంబానికి కూడా 30 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మరణాలు సంభవించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే ప్రధాన కారణమని ఆరోపించారు. విద్యార్థులు ప్రాణాలు కాపాడాలంటే నాణ్యమైన భోజనం పెట్టాలని అలా చేయని అధికారులను ఉద్యోగాల నుండి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వారంలో రెండు రోజులైనా ఆశ్రమాల్లో పరిస్థితులను అధ్యయనం చేసి ప్రత్యక్ష తనిఖీలు నిర్వహించాలని కోరారు.

## జియో టవర్ ఏర్పాటు సరే... మరి సేవలు..?

**అస్తవ్యస్తంగా జియో సేవలు**

**విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ :** మండల పరిధిలో ఎక్కడ చూసినా సెల్ ఫోన్ టవర్లు దర్శనమిస్తున్నాయి తప్ప, ప్రజలకు మాత్రం సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. ముఖ్యంగా ప్రైవేట్ రంగానికి చెందిన జియో సేవలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. మొదట్లో ఆ కంపెనీ ఇచ్చిన ఆఫర్లు, అందుతున్న సేవలకు ఆశపడి ప్రతి ఒక్క కస్టమర్ జియో నెట్వర్క్ లోకి మారారు. గ్రామీణ మారుమూల ప్రాంతాలకు సైతం జిఓ టవర్లు ఏర్పాటు చేయడం సేవలు కూడా అద్భుతంగా ఆనందదాయకంగా ఉండటంతో ప్రతి ఒక్కరూ జియో వినియోగరులు అయ్యారు .ఇప్పుడేమో దాని పరిస్థితి ముందు నుయ్యి... వెనక గొయ్యి అన్న చందంగా మారింది. ఒకవైపు జిల్లాలో మారుమూల ప్రాంతాలకు కూడా మొబైల్ టవర్లు ఏర్పాటు చేసి సేవలను విస్తరింప చేయాలని కలెక్టర్ సూచిస్తున్న ప్రతి చోటైతే టవర్లు దర్శనమిస్తున్నాయి తప్ప పూర్తిస్థాయిలో సంతృప్తి దాయకంగా సేవలైతే అందడం లేదు. చాలావరకు నెట్వర్క్ లు అందక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెల రీఛార్జ్ లో చేయడం తప్ప నెట్వర్క్ లు మాత్రం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా నేటితరం యువతి యువకులు ప్రైవేటు బడాబడా కంపెనీల్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేస్తున్నారు వీరిలో చాలామంది ఇంటి దగ్గరే ఉండి ఉద్యోగ లు నిర్వహిస్తున్నారు. వీరందరికీ జియో నెట్వర్క్ తో పాటు ఇతర ప్రైవేటు నెట్వర్క్ లో ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా జియో ఫైబర్ ఉపయోగాలు మండల పరిధిలో అధికంగా ఉన్నాయి అయితే వాటి సేవలు మాత్రం సంతృప్తి దాయకంగా లేవని ప్రైవేటు రంగా ఉద్యోగులు కూడా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని పెద్ద బండపల్లి, పుట్టూరు, తాళ్ల బురిడీ, దూకి శీల ప్రాంతాల్లో ఈ సేవలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే పంచాయతీ సచివాలయాల్లో కూడా పరిస్థితి మరి దారుణంగా ఉంది. మండల శివారు ప్రాంతమైన డీకే పట్నం సచివాలయానికి సిగ్నల్ అందక ఆ ప్రాంత ప్రజలు పదరాన్ని పాట్లు పడుతున్నారు. కనీసం సిగ్నలింగ్ వ్యవస్థను కూడా పునరుద్ధరించలేని జిల్లా యంత్రాంగం ఎక్కడపడితే అక్కడ మొబైల్ టవర్లు ఏర్పాటు చేస్తే ఏం ప్రయోజనం ఉంటుందని వారు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా దీనిపై ఉన్నత అధికారులు దృష్టిసారించి సంబంధిత ప్రభుత్వ, ప్రైవేటు రంగ టెలికం ప్రతినిధులతో చర్చలు జరిపి సిగ్నలింగ్ వ్యవస్థను వేగవంతం చేసి మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు.

## మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్‌ను సద్వినియోగం చేసుకోండి

- వాహన మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్‌తో విద్యార్థులకు ఉపాధి అవకాశం
- వాహనదారులకు విధిగా లైసెన్స్, వాహన పత్రాలు ఉండాలి
- ఎస్సై వెంకటేశ్వరరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి
- ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతపల్లిలో 45 రోజుల
- టూ వీలర్ మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం

**విశాలాంధ్ర-చింతపల్లి :** వాహనాలు నడిపేవారు విధిగా లైసెన్స్ తో పాటు వాహన పత్రాలు కలిగి ఉండడంతో పాటు, మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడం వలన స్వయం ఉపాధి పొందే అవకాశం ఉంటుందని స్థానిక ఎస్సై వీ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం.విజయభారతి ఆధ్వర్యంలో కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వాహన (ద్విచక్ర, త్రిచక్ర, నాలుగు చక్రాల) మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఎస్సై వెంకటేశ్వరరావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట పాటు మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ లో నైపుణ్యం పొందేందుకు స్థానికంగా ఉన్న మెకానిక్ ద్వారా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ను సద్వినియోగం చేసుకుని వారు అందించే సర్టిఫికెట్ ను అందుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు విద్యార్థులకు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, అదే క్రమంలో మెకానిక్ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి మాట్లాడుతూ మెకానిక్ సర్టిఫికెట్ కోర్స్ నేర్చుకోవడానికి ఎక్కువమంది విద్యార్థులు ఈకోర్సులో జాయిన్ కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వి.రమణ, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పెదవలస ఆసుపత్రికి జిల్లా అధికారి అకస్మిక తనిఖీ

**జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్**

**విశాలాంధ్ర-జీకే వీధి :** జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి (ఎన్‌హెచ్ ఎం) జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదవలస అకస్మికంగా సందర్శించారు. పి. హెచ్. సి పరిధిలోని క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వైద్యాధికారికి అడిగి తెలుసుకున్నారు. క్షయ రోగుల చికిత్స రికార్డులను, మందులను తనిఖీ చేశారు. క్షయవ్యాధి రోగులకు వైద్య అధికారి పర్యవేక్షణలో చికిత్స అందించాలని మరియు వైద్య అధికారి ఆధ్వర్యంలో మందులు అందించాలని సూచించారు. ప్రయోగశాలలో ఔషధ పంపిణీ, పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్‌కు సూచించారు. ప్రతి కాంటాక్ట్‌ను పరీక్షించి సరిగ్గా చికిత్స అందించాలన్నారు. మండల టీబీ యూనిట్ ఎస్‌టిఎస్ లు గుర్తించిన క్షయ రోగులను సందర్శించి సకాలంలో మందులు పంపిణీ చేయాలని ఏవైనా సమస్యలు ఉంటే ఆ టీబీ యూనిట్ యొక్క ఎంఓటిసికి తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రతిఎఫ్‌పి శిబిరాన్ని సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని సిహెచ్‌ఓలు ఆశాలతో పాటు నమూనాలను సేకరించాలని ఎస్టిఎస్‌కి సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ పృధ్విషా, డాక్టర్ బి చందన కుమార్ జీకే వీధి టీబీ యూనిట్ స్టాఫ్ అశోక్ కుమార్, అవారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## బియ్యం తూకాల్లో తేడాలొస్తే సహించేది లేదు

**విశాలాంధ్ర-సీలేరు :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు అందిస్తున్న బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలని జీకేవీధి మండల తహశీల్దార్ హెచ్.అన్నాజీరావు అన్నారు. ఈ మేరకు దారకొండ, సీలేరు డిఆర్ డిపోలను ఆయన తనిఖీ చేశారు. నెల ఆరంభం నుండి లబ్ధిదారులకు పంపిణీ చేసే రేషన్ బియ్యం తూకల్లో తేడాలు రాకుండా చూసుకోవాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ త్వరగా తిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం దుప్పులవాడ గ్రామ సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పీ 4 సర్వే, పెండింగ్ మ్యుటేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి నిబద్ధతతో పౌర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లకే బాలమజ్జి, మండల సర్వేయర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

**విశాలాంధ్ర-ఎటపాక :** ఎటపాక మండలం గౌరీ దేవి పేట కాలనీలో గత ప్రభుత్వంలో అర్ధాంతరంగా సగంలో వదిలేసిన సిసి రోడ్లు జాయింట్లు వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రహదారి సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని గమనించి మురుగునీరు వెళ్ళుటకు రహదారి సౌకర్యం కల్పించుటకు గౌరీదేవి పేట గ్రామపంచాయతీ పాలకమండలి సత్వరమే పనులు ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా పగిలిన జాయింట్ల వద్ద సిమెంట్ తూములు వేసి కాంక్రీట్‌తో పూడ్చు టకు నిర్ణయం తీసుకున్నారు అందులో భాగంగా ఎటపాక వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు పనులు ప్రారంభించారు . పలువురు ప్రజలంతా హర్షధ్వనాలు వ్యక్తం చేయుచున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉలవల శివ కనక రాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, కార్యదర్శి శ్రీలక్ష్మి, తెలుగుదేశం నాయకులు ఆకుల కొండలరావు, ముక్కెర భద్రరావు, మల్లెల లక్ష్మణరావు, చంద్రు రాజా, మార్త చంటి ,గాది సాయిబాబు , బొమ్మగాని శ్రీనివాసరావు అమరవరపు రాము, బొల్లా పుల్లయ్య పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు విలువ గల గేదె ఆకస్మిక మృతి

**బోరున విలపిస్తున్న రైతు**

**విశాలాంధ్ర-కొయ్యూరు :** పాడి గేదులు పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతుకు ఊహించని కష్టం ఏర్పడింది. మండలంలో కంటారం గ్రామానికి చెందిన బొడ్డు వరహాలు బాబు గత కొన్ని ఏ ళ్ళ గా పాడి గేదెలను మేపుకుంటూ వాటిపై వచ్చే ఆదాయంతో కుటుంబమంతా జీవనం సాగిస్తున్నారు. అయితే బుధవారం రాత్రి ఆకస్మికంగా ఎనిమిది గంటల సమయంలో లక్ష రూపాయల విలువ గల పాడిగెతే మృతి చెందింది. దీంతో వీటిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతు కుటుంబమంతా రోడ్డున పడినట్లు అయిందే రైతు బొడ్డు వరహాలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఐటిడిఏ అధికారులకు ఏఐఎస్ఎఫ్ వినతి**

**విశాలాంధ్ర-పాడేరు :** గిరిజన ప్రాంతంలో ఉన్నా గిరిజన ఆశ్రమ పాఠశాలలు పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్లో చదువుతున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ,అల్లూరి సీతారామరాజు జిల్లా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు బుధవారం ఐటిడిఏ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్ మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్నా సంక్షేమ హాస్టల్స్ కు సర్వే చేశామన్నారు. ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టల్సలో విద్యార్థులు పడుకోవటానికి కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హాస్టల్లో సన్నబియ్యం సరఫరా చేస్తున్నా పురుగుల ఉంటున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. కొన్ని ఆశ్రమ పాఠశాలలో పడుకోవటానికి హాస్టల్ రూమ్స్ వేరేగా లేకపోవడం వల్ల తరగతులు నిర్వహిస్తున్నా గదులలోనే పడుకుంటున్నారన్నారు. బాత్ రూమ్స్ లో కూడా చాలా వరకు రన్నింగ్ వాటర్ లేక నిరూపయోగంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే సంబంధిత అధికారులు ఆశ్రమ పాఠశాల, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో క్షుణ్ణంగా పర్యటన, పర్యవేక్షణ చేసి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు వి. కృష్ణ, సహాయ కార్యదర్శి తనీష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరాడ : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ఎస్సై కే నీలకంఠ విద్యార్థులు విద్యార్థులని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ బుధవారం జిల్లా పరిషత్ హై స్కూల్ కోటిపాం ఆవరణంలో విద్యార్థులకు ఎస్సైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ రేపు భావితరాలకు భవిష్యత్తు విద్యార్థులు అని అందుకే విద్యార్థులు మత్తు పదార్థాలు జోలికి వెళ్ళొద్దని జోలికి వెళితే అలాగే వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలంటూ ఎవరైనా అక్రంగా గంజాయి మద్యం నాటు సారా అక్రంగా తరలిస్తే చట్టరీతంగా చర్యలు తప్పు అని ఆయన అన్నారు.

## బెంగాల్ టైపు వరినాట్లతో ఎకరానికి మూడు వేలు ఆదా

వ్యవసాయాధికారి తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : సాంప్రదాయ వరి నాటకంటే వరుసలలో కుదురుకి ఒకటే లేదా రెండు మొనలు చివరలు తుంచి నాటుకుంటే ఖర్చు తగ్గడమే కాకుండా దిగుబడి కూడా పెరుగుతుందని చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు . చెరుకుపల్లి పొలం పిలుస్తోంది లో భాగంగా రైతులు ఎర్ల సత్యం మరియు పైల అప్పలనాయుడు వేయిస్తున్న బెంగాల్ వరి నాట్లను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి నాట్లను వేగవంతంగా పూర్తి చేయడమే కాకుండా నారు తీయడానికి మొ యడానికి పాయలు తీయడానికి కలిపి ఎకరానికి కేవలం 4500 రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని ఉన్నారు. సాంప్రదాయ వరి నాటే విధానంలో ఖర్చు ?7500 అవుతుందని అంతేకాకుండా వరి నాట్లు వరుసలలో పడడమే కాకుండా తేలికపాటి నాట్లు పడుతున్నాయని ఒకటి లేదా రెండు మొనలను మాత్రమే నాటుతున్నారని దీనివలన దుబ్బు బాగా చేసి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. పాయలు తీసి ఉంచడం వలన అంతర కృషి ఎరువులు చల్లడం వంటివి సులభ తరం అవుతున్నాయని అన్నారు. విత్తనం ఎకరానికి 15 కిలోల నారు సరిపోతుందని విత్తనం ఖర్చు కూడా తగ్గుతుందని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పచ్చిరొట్ట లేదా నవధాన్యాలను కలియదున్నిన అనంతరం దమ్ము కి పంట దమ్ము కి మధ్య పది రోజులు వ్యవధి ఉంచి వరి నాట్లు వేసుకోవడం ద్వారా భూసారాన్ని పెంచడం సాధ్యమవుతుందని తెలిపారు. రైతులు వేసే రసాయన ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుందని ఎరువులకు పంట ప్రతిస్పందన కూడా పెరుగుతుందని తెలిపారు. దమ్ములో బస్తాల ఎరువులు వేసుకున్న అనంతరం 20 రోజుల తర్వాత నానో ఎరువులను ఏదైనా పురుగు మందు తో కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా ఖర్చును మరింతగా తగ్గించుకోవచ్చని సూచించారు. అనంతరం పచ్చిరొట్ట పంటలు మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య ఏఈఓ నాగమణి పాల్గొన్నారు.

## మండలానికి చేరుకున్న జీపుజాత

విశాలాంధ్ర-హుకుంపేట: ఈనెల ఒకటి నుండి ఆదివాసి స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ మరియు ఆదివాసి నిరుద్యోగుల సంఘం సంయుక్తంగా చేపడుతున్న జీపుజాత బుధవారం మండలానికి చేరుకొంది. మండల పరిధిలో గల ఒంటిపాక, పెదగరువు, పాతుకోట, లివిటి,సన్యసమ్మపాలెం,కొంతిలి, గూడ గ్రామాల మీదుగా సాగిన ఈ జీపు జాత మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల కూడ లిలో మానవహారం చేపట్టా రూ. స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కో- కన్వీనర్ టి క్రిష్ణరావు ఆధ్వ ర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడు తూ, ఆదివాసి యువగళం జీపు జాతకు గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేసిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం లో బాగంగా అల్లూరి జిల్లా పర్యటనలో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేష్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ నుంచి ఆదివాసి ప్రాంత ఉద్యోగాలను మినహాయింపు చేసి, వాటిని ఆదివాసి అభ్యర్థులతో ఉపాధ్యా య పోస్టులు బర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎలక్షన్ ప్రచారం లో ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ ఆయన అన్నారు. గిరిజనులకు 100% ఉద్యోగ, ఉపాధ్యాయ నియామకాల రిజర్వేషన్ నీ చట్టం చేయాలన్నారు. గిరిజన ప్రాంతంలో అమల వుతున్న ఏకలవ్య విద్యాసం స్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల న్నీ ఆదివాసులతోనే బర్తిచేయాల న్నారు.5వ షెడ్యూల్ ప్రాంతానికి రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులు,చట్టాలు పకడ్బందిగా అమలుచేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.ఆదివాసి డీఎస్సీ సాధన కమిటి కన్వీనర్, కో-కన్వీనర్లు ధర్మానపద ల్,రాధాకృష్ణ. వారు మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి 8వరకు, 8రోజులపాటు 8మండలం లోని 300 గ్రామాలు కలుపుకొని 400 కిలో మీటర్లు జాత సాగుతుం దన్నా రు. అనంతరం పాడేరు ఐటిడిఏ ఎవరణలో 8వ తేదీన ఉదయం నిర్వహించే నిరు ద్యోగ యువగళం బారి బహిరంగ సభ తోముగుస్తుం దన్నారు. ఈ కార్య క్రమానికి నలుమూలల నుండి వేలాదిమంది. అన్ని వర్గాల ఆదివా సులు సోదరి, సోదరమణులు కదిలి రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నిరుద్యో గుల సంఘం నాయకులు నారాయణ, భానుచందర్, నాయుడు, కృష్ణం పడాలు,సుధీర్,శంకర్, పృధ్వీశ్యా మల,భాగ్య ,వినయ్,తోపాటు గిరిజన సంఘం నాయకులు టి అప్పలకొండ పడాలు ఆదివాసి నిరుద్యోగులు,గిరిజనులు విద్యా ర్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డీవార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు

- నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి...
- డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనకు అల్బండజోల్ మాత్రలు వేయించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. ఈ నెల 12న జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న డీవార్మింగ్ కార్యక్రమానికి జిల్లాకు సరఫరా చేసిన ఆల్బెండజోల్ మాత్రలను డిఎంహెచ్ఓ చేతుల మీదుగా వైద్య సిబ్బందికి బుధవారం పంపిణీ చేసి పోస్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ జాతీయ నులిపురుగులు నిర్మూలనా కార్యక్రమానికి క్షేత్ర స్థాయిలో సన్నద్ధం కావాలని వైద్య, విద్య, అంగన్వాడీ మరియు సంబంధిత శాఖలతో మండల, సచివాలయ స్థాయిలో సమన్వయ సమావేశాలు నిర్వహించి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా ఒక సం. నుండి 19సం. వరకు పిల్లలు, విద్యార్థులకు ఈనెల 12న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. 1 నుండి 2 సం. పిల్లలకి సగం మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని, 2 నుండి 3 సం పిల్లలకి పూర్తి మాత్ర పొడి చేసి నీటితో కలిపి ఇవ్వాలని, 3 నుండి 19 సం. వరకు పూర్తి మాత్ర బాగా నమలాలని అన్నారు. 12న వేయబడని వారికి ఈనెల 20న మాప్అప్ కార్యక్రమంలో మాత్రలు వేయాలన్నారు. పిల్లల్లో నులిపురుగుల సంక్రమణ వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వాంతులు, వికారం, విరేచనాలు, బరువు తగ్గడం సమస్యలు ప్రబలుతాయన్నారు. చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాకు మొత్తం 2,13,000 ఆల్బెండజోల్ మాత్రలు సరఫరా చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,96,612 మంది అంగన్వాడీ, పాఠశాల, కళాశాల పిల్లలు, విద్యార్థులే లక్ష్యంగా ఆల్బెండజోల్ 400మి.గ్రా. మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా. పి.ఎల్ రఘుకుమార్, సూపరెంటెండెంట్ కామేశ్వరరావు, సిడిఎస్ ఫార్మసిస్ట్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలి

విశాలాంధ్ర-అనంతగిరి : రైతు సదస్సులో భాగంగా ఈరోజు చిలకలగెడ్డ రైతు సేవ కేంద్రంలో చిలకలగెడ్డ పంచాయతీ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ పథకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా పశు సంపదను ఆర్థిక వనరుగా చేసుకొని మేలు రకం పాడి పశువుల ద్వారా పాల ఉత్పత్తిని, గొర్రెలు మేకల ద్వారా మాంస ఉత్పత్తిని మరియు పేరటి కోళ్ల ద్వారా గుడ్లను ఉత్పత్తి చేసి ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చును. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువులశాలలు మరియు పశుగ్రాసాల సాగును ప్రోత్సహించడం జరుగుతుంది. కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా నామమాత్రపు వడ్డీతో రైతులకు రుణాలు ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతుంది. పశు భీమ ద్వారా పశు నష్ట పరిహారం రైతులకు నేరుగా చెల్లించడం జరుగుతుంది. పశు సంపద కలిగిన పాడి రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందిపుచ్చుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఇందుమూలంగా రైతులకు అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో రైతులు, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు : కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమము రెండు కళ్ళు లాంటివని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. గురువారం మండలంలో రత్నంపేట పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని అన్నారు. ఇప్పటికే ఫెంక్షన్ లు తల్లికి వందనం అన్నదాత సుఖీభవ పథకాలతోపాటు ఈ నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని సంకల్పంతో పాడేరు మాజీ ఎమ్మెల్యే పార్టీ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగేటి శంకర్రావు బూత్ కమిటీ ఇన్చార్జ్ కారం శ్రీ సత్య పాడి వెంకటేష్, నూకాలమ్మ కొండబాబు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

- క్రమం తప్పకుండా మందులు వాడాలి
- పెదవలస పిహెచ్సిని సందర్శించిన జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి: క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్ మెంట్ అధికారి, జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, టి బీ నియంత్రణ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం గూడెం కొత్తవీధి మండలం పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన క్షయ రోగుల వివరాలను పి హెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ పృధ్విషా, డాక్టర్ బి చందన్ కుమార్ లను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆసుపత్రి రికార్డు లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. క్షయ వ్యాధితో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు వాడినట్లయితే పూర్తిగా నయమవుతుందన్నారు. అదే క్రమంలో వైద్యాధికారి పర్యవేక్షణలో రోగులకు పూర్తి స్థాయిలో చికిత్స అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ప్రయోగశాలలో ఔషధ పంపిణీ, పరీక్ష లు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు సూచించారు. ప్రతి కాంటాక్ట్ను పరీక్షించి సకాలంలో చికిత్స చేయాలన్నారు. మండల టీబీ యూనిట్ సూపర్ వైజర్ లు గుర్తించిన క్షయ రోగులను సందర్శించి, సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత టీబీ యూనిట్ ఎంఒటీసీలకు తెలియ జేయాలని సూచించారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఎఫ్ డీ పి వైద్య శిబిరాలను సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని సి హెచ్ ఓ లు, ఆశా కార్యకర్తలు టీబీ లక్షణాలున్న రోగుల నుండి నమూనా లను సేకరించేలా పర్యవేక్షణ చేయాలని ఎస్ టి ఎస్కు సూచించారు.ఈ కార్యక్రమం లో గూడెం కొత్త వీధి టీ బీ యూనిట్ ఎస్టి ఎస్ అశోక్ కుమార్ , ఎస్ టి ఎల్ఎస్ఏవిపి రావు. వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. ఇదిలా ఉండగా క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆయన మందులు వాడుతున్న రోగులతో మాట్లాడి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ఐసిడిఎస్ చింతపల్లి సెక్టార్ సూపర్వైజర్ జయభారతి

విశాలాంధ్ర-చింతపల్లి : తల్లి పాల వారోత్సవాలను పురస్కరించుకుని కొమ్మంగి సచివాలయం ఉరిసింగి అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల ప్రాముఖ్యతను గర్భిణీలు, బాలింతలకు వివరించడం జరిగిందని చింతపల్లి సెక్టార్ సూపర్వైజర్ డి. జయ భారతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ, బాలింత తల్లిపాల విశిష్టత గురించి అవగాహన చేసుకుని పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇచ్చే విధంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ పి. సాయి గంగ భవాని, ఏఎన్ఎం టి. చెల్లయమ్మ,, వెల్ఫేర్ అసిస్టెంట్ కే నవ మోహన్ కుమార్, వాసవ్య మహిళ మండలి కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్, చిలకమ్మ, స్వప్న లతో పాటు అంగన్వాడి కార్యకర్తలు, గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

## హైడ్రో ఫవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గ్రామసభ

విశాలాంధ్రఅనంతగిరి : మండలంలో హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా గుమ్మ కోట పంచాయతీలో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజల అందరు సమక్షంలో పంచాయతీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వద్దు అంటూ గుమ్మ కోట పంచాయతీ సర్పంచ్ పాగి అప్పారావు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో భూములు కొనుక్కున్న వ్యక్తులు భారి స్థాయిలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజలకు వారి భూములకు దారి ఇవ్వకుండా ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారన్న ఉద్దేశంతో స్థానిక నాయకులు ప్రజల ఫిర్యాదు మేరకు ప్రైవేటు భూస్వాములకు అడిగితే స్థానిక నాయకుల మీద కంప్లైంట్ లు ఇస్తున్నారు,కంప్లైంట్ ఇచ్చే వ్యక్తి పృథ్వీ రెడ్డి, ప్రజల పక్షాన మాట్లాడితే ఇలాంటి కంప్లైంట్ లు ఇస్తారాని, మాకున్న పచ్చని పొలాలు నాశనం చేయొద్దంటూ గ్రామసభలో తీర్మానం చేయాలంటూ నినాదాలు పలికారు అనంతరం పంచాయతీ కార్యదర్శి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేకంగా పవర్ ప్రాజెక్టు వద్దంటూ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు ఏకాభిప్రాయంతో తీర్మానించడం జరిగింది.ఈ యొక్క తీర్మానం అనంతగిరి మండల తహాసిల్దార్కి, అనంతగిరి మండల ఎస్సైకి తీర్మానం ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు వార్డ్ మెంబర్స్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మ కోట సర్పంచ్ పాగి అప్పారావు, వైస్ సర్పంచ్ కన్నయ్య, వార్డు మెంబర్స్, కృష్ణ,శంకర్, కూటమి నాయకులు, గుమ్మ కోట టీడీపీ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాంచాలి సన్యాసిరావు, క్లస్టర్ ఇంచార్జ్ బి మహేష్, యూనిట్ ఇంచార్జ్ సోములు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పి.మహేష్, ప్రధాన కార్యదర్శి, ఎం.ఈశ్వర్,నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకులు బొల్లోజు అయోధ్యచారికి శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ

విశాలాంధ్ర-చింతూరు : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐ నాయకులు బొల్లోజు అయోధ్యచారికి చింతూరు డివిజన్, మండల నాయకులు ప్రకటనలో సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా మణుగూరు జడ్పిటిసిగా గెలిచి తరువాత జిల్లా పరిషత్ వైస్ చైర్మన్గా అలాగే సిపిఐ పార్టీ కరుడుగట్టిన కమ్యూనిస్టు యోధుడిగా సిపిఐ పార్టీలో కడవరకు ఉండి బూర్గంపాడు నియోజకవర్గంలో ఉన్నప్పుడు ఆ నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేస్తూ ఇద్దరూ ఎమ్మెల్యేలను గెలిపించి ఆయనకంటూ సిపిఐ పార్టీలో చాలా గొప్ప స్థానాన్ని సంపాదించుకున్నారని, ఆయన నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకొని ప్రజలలో ఆయనకి ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. బుధవారం అకస్మాత్తుగా హైదరాబాద్ యాక్సిడెంట్లో బొల్లోజు అయోధ్య మరణించారు. ఆయన మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఆయనకి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గుజ్జ మోహన్ రావు,, చింతూరు డివిజన్ సహాయ కార్యదర్శి రంజాన్, చింతూరు మండల కన్వీనర్ తుర్రం మురళి, వారణాసి సాంబశివరావు, వెట్టి భద్రయ్య, తుర్రం చంద్రయ్య, ఎస్ వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన, బదిలీపై వచ్చిన ఉపాధ్యాయుల ఘనసన్మానం

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల, చిలకలగడ్డ ఆవరణలో చిలకలగడ్డ పాఠశాలలో దీర్ఘకాలం పనిచేసి బదిలీపై వెళ్లిన డి.గాసి, కె ఎన్ ఆర్ అమర్నాథ్ గారికి మరియు ఈ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఎస్ వి ఎల్ ఎన్ గుప్తా(గణితం), కె రాంబాబు (ఎస్జిటి), శెట్టి రాంబాబు (సాంఘిక శాస్త్రం), జి కన్యాకుమారి (తెలుగు), బిబి రంభమణి(తెలుగు) ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారి సైమన్ గారి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం, సాలువతో ఘన సన్మానం పాఠశాల సిబ్బందితో కలిసి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలు మరో లేనిది, అమోఘమని సందర్భంగా గుర్తు చేస్తూ, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శెట్టి లక్ష్మణరావు, డి మత్స్యరాజు, పి శేఖర్, పి సంతోష్, కె డొంబు, జి పరశురాం, గుప్త, వి గోవిందరావు, జి గంగప్రసాద్, లక్ష్మీనారాయణ, జి కన్యాకుమారి, బిబి రంభ మణి మరియు పాఠశాల బోధనేతర సిబ్బంది ప్రభావతి, వినోద్ మొదలగు వారు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణ లక్ష్యంగా కార్యాచరణ చేయాలి

ఎనీమియా ఏక్షన్ కమిటీలో సూచనలు చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు

విశాలాంధ్ర-బెలగాం : రక్తహీనత నివారణ లక్ష్యంగా ఎనీమియా ఏక్షన్ కమిటీలు కృషి చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు పేర్కొన్నారు. 12వ వార్డులో నిర్వహించిన ఎనీమియా ఏక్షన్ కమిటీ సమావేశంలో బుధవారం ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. గతనెలలో రక్తహీనతగా గుర్తించిన గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికల వివరాలు ఈ నెలలో వారి హిమోగ్లోబిన్ శాతం మెరుగు పడిన తీరుపై అడిగి తెలుసుకొని రికార్డు పరిశీలించారు. రక్తహీనత గుర్తిస్తే అందుకు గల కారణాలపై కమిటీలో విశ్లేషించి తదుపరి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేస్తున్న తీరు, టిహెచ్ఆర్ పౌష్టికాహారం సరిగా తీసుకుంటున్నారా, ఏమైనా ఆరోగ్య పరమైన సమస్యలు గాని, కుటుంబ, మానసిక సమస్యల, సాంస్కృతిక విధానాల ప్రభావం ఉన్నాయా అనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. గర్భిణీ, బాలింతలకు ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. ఆహారంలో ఆకు కూరలు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలన్నారు. తల్లిపాలు ప్రాముఖ్యతపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్ మోహనరావు, డా. రఘు కుమార్, వైద్యాధికారి డా. రవిచంద్ర, సూపర్వైజర్ పుష్ప, వార్డు సెక్రటరీ జి. పవన్ కుమార్, వైద్య, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : గత కొద్దికాలంగా విద్యుత్ వోల్టేజ్ సమస్యతో వి ఆర్ పురం కూనవరం రెండు మండలాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రజల విద్యుత్ సమస్య పరిష్కారం దిశగా కూటమి ప్రభుత్వం భీమవరం సబ్ స్టేషన్ లో నూతనంగా అమర్చబడిన పి టి ఆర్ సమస్యపై అవగాహన కలిగిన ఎంఎల్ఏ మిరియాల శిరీష దేవి చొరవతో రెండు మండలాల ప్రజల విద్యుత్ సమస్యకి పరిష్కారంకి సుమారు 50 లక్షల వ్యయంతో పిటిఆర్ అమర్చి విద్యుత్ సమస్యను పరిష్కరించడం జరిగింది, వేగ వంతంగావిద్యుత్ సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి విద్యుత్ సిబ్బందికి రెండు మండలాల కూటమి నాయకులు, ధన్యవాదాలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోడే రామయ్య, వి ఆర్ పురం జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ ,సొసైటీ చైర్మన్ గొంది చంద్రయ్య, బొర్రానరసింహారావు, ముత్యాల సిద్ధార్థ చంద్రశేఖర్ ఆయం రామారావు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజు, పాయం రామారావు, విష్ణు, హైస్కూల్ చైర్మన్ ముత్యాల శంకర్రావు శ్రీరామ్ గిరి రామాలయం చైర్మన్ పెందుర్తి సుదర్శన్, శివాలయం చైర్మన్ ఆదినారాయణ, వడ్డాణపు సత్యనారాయణ, శ్రీధర్, అప్పాజీ, రవి పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ

విశాలాంధ్ర-పాచిపెంట : నిహాల్ మల్టీ స్పెషాలిటీ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు శ్రీబాలాజీ క్లినిక్ ఆధ్వర్యంలో మండలంలో గల కేసలి గ్రామంలో బుధవారం సాయంత్రం మెగా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు నిహాల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సిబ్బంది తెలిపారు ఈ సందర్భంగా రోగులకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసి వైద్య పరీక్షలు బీపీ షుగర్లో తనిఖీలు నిర్వహించారు ఈ వైద్య శిబిరానికి సుమారు 150 నుండి పైచిలుకు వివిధ రోగులు హాజరైనట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయదేవ్ ఆర్తో మరియు ల్యాబ్ టెక్నీషియన్ నాని మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక రోగులను గుర్తించి వైద్య పరీక్షలకు తదుపరి పరీక్షల కోసం రెఫర్ చేసినట్లు డాక్టర్ జయదేవ్ తెలిపారు.

## రైతుల పొలాలకు రహదారి సదుపాయం కల్పించాలి

విశాలాంధ్ర-కొమరాడ : చోళపదం ఆర్ఎంబి రహదారి నుండి సరుదుగూడ గ్రామానికి ఉన్న రహదారి సదుపాయం కల్పించాలని స్థానిక రైతులు గ్రామస్తులు కోరారు. బుధవారం తమ గ్రామానికి వచ్చిన సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీ వాస్తవ కు రైతులు వినతిపత్రం అందజేశారు. పూర్వకాలం నుంచి ఉన్న గొర్జికి రెండు వైపులా కబ్జా కావడంతో రహదారి ఇరుకు కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్ ఇతర వాహనాలు రాకపోకల కోసం తీవ్రగా ఇబ్బందు ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ తాహసిల్దార్ సిహెచ్ సత్యనారాయణకు సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు.

## సపర్ల ఆశ్రమ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-జీకే వీధి : సపర్ల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జనకం కృష్ణయ్య ఆధ్వర్యంలో విలువలతో కూడిన విద్య పాఠ్యాంశం పుస్తకములు పంపిణీ కార్యక్రమనికి గాలికొండ సర్పంచ్ కాకూరి బుజ్జిబాబు హాజరై పాఠ్యాంశ పుస్తకములు పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాకూరి బొజ్జబాబు మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్య అభ్యసించాలని పై చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిల్లలకు ఆయన సూచించారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలకు రేపటి భవిస్తూ విద్యాని విద్య ఉంటే సమాజంలో దేనినైనా సాధించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాలికొండ సర్పంచ్ కాకూరి బొజ్జబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనకం కృష్ణయ్య,ఉపాధ్యాయ సిబ్బంది, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండండి

చినమేరంగి ఎస్సై అనిస్ హితవు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని చిన మేరంగి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి. అనీష్ అన్నారు. బుధవారం సాయంత్రం చిన మేరంగి దళిత వాడలో యువతతో సమావేశం ఏర్పాటు చేశారు. చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాలను వారికి పూర్తిగా తెలియజేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగావకాశాలను అందులో ప్రత్యేకంగా ఎస్ సి రిజర్వేషన్ గురించి వారికి వివరించారు. పోటీ పరీక్షలకు బాగా తర్ఫీదు పొంది పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పత్తిక కాసులు కానిస్టేబుల్ రాజేష్ అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ కార్యకర్త కుటుంబాన్ని సీనియర్ నాయకులు పరామర్శ

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలం, నెల్లిపాక గ్రామ బిజెపి సీనియర్ నాయకులు , శ్రీరామ జన్మ భూమి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కరసేవకులు దుద్దుకూరి. భాస్కరరావు, వారి కుమారుడు బిజెపి కార్యకర్త దుద్దుకూరి ఉమా శంకర్ ను పరామర్శించిన అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న కుమారి హృదయ సంబంధిత సమస్యతో బాధపడుతున్న దుద్దుకూరి భాస్కరరావు, క్రాంకియాటిక్ శస్త్ర చికిత్స జరిగిన దుద్దుకూరి. ఉమాశంకర్ పరామర్శించి వారికి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని చెప్పి వారికి ధైర్యం చెప్పారు. ఇటీవల శాస్త్ర చికిత్స జరిగిన ఉమా శంకర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించారు చేస్తామని హామీ ఇచ్చి అక్కడే ఉండి సిఎం రిలీఫ్ ఫండ్ గూర్చి ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ , బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోములు రామారావు, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే. సతీష్ నాయక్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్ల ప్రసాద్, జిల్లా కార్యదర్శి పెరమయ్య, జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి, పాల్గొన్నారు.